01 page 2_01 page 2.qxd 15-04-2026 PM 10:40 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
16 ఏప్రిల్ 2026 గురువారం పేజీలు 4

# రాష్ట్రంలో విష సంస్కృతి తీసుకొస్తున్న.. టిడిపి పార్టీ నేతలు



కర్నూలు అర్బన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త

టిడిపి మరియు మంత్రి పార్థసారథిపై తీవ్ర విమర్శలు చేసిన వైఎస్ఆర్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హౌసింగ్ మంత్రి పార్థసారథి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, మావిగన్ అంశంపై ప్రజల మద్దతు పెరుగుతుండటంతో టిడిపి నేతలు వైఎస్ఆర్‌సీపీపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు. టిడిపి నేతలు వైఎస్ఆర్‌సీపీ నాయకులను ఉగ్రవాదులుగా చిత్రీకరించడం తగదని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో హింసాత్మక రాజకీయాలకు టిడిపి బాధ్యత వహించాలని అన్నారు. జగన్ హయాంలో సంక్షేమ పాలన అందించిన వైఎస్ఆర్‌సీపీపై దుష్ప్రచారం జరుగుతోందని విమర్శించారు. ఇక కర్నూలులోని సాయి స్పోర్ట్స్ అథారిటీని తిరుపతికి తరలించే ప్రయత్నాలపై స్పందించాలని జిల్లా మంత్రి టీజీ భరత్‌ను డిమాండ్ చేశారు. కర్నూలును స్పోర్ట్స్ సిటీగా అభివృద్ధి చేస్తామంటూ ప్రకటనలు చేయడమే తప్ప చర్యలు లేవని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో మరో 4..
# అన్నక్యాంటీన్లు

**పేదల కోసం తక్కువ ధరలో ఆహారం - కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

జిల్లాలో మరో నాలుగు అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. ప్రజలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలో ప్రజా ఆరోగ్య, పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో రూ.61 లక్షలతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్‌ను కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు భోజనం వడ్డించి, స్వయంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్న క్యాంటీన్లు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 11 అన్న క్యాంటీన్లు పనిచేస్తుండగా, కొత్తగా నాలుగు ప్రారంభించడంతో మరింత మందికి సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం అందిస్తున్నామని వివరించారు. ఒక్కో భోజనానికి సుమారు రూ.34, టిఫిన్‌కు రూ.22 ఖర్చవుతున్నప్పటికీ ప్రభుత్వం భారం భరించి ప్రజలకు రూ.5కే అందిస్తున్నదని చెప్పారు. భోజన నాణ్యత, సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్న క్యాంటీన్ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తోందని తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో ఇప్పటికే రెండు క్యాంటీన్లు ఉండగా, కొత్తగా ప్రారంభించిన ఈ క్యాంటీన్‌తో మొత్తం మూడు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో.. బాలికలహవా..!

- వెనకబడ్డ కార్పొరేట్లు
- ప్రభుత్వ కళాశాలలో ఫలితాలు ఘణం
- గురుకుల కళాశాలలు భేష్
- ఫస్ట్ ఇయర్లో 14వ స్థానం
- సెకండ్ ఇయర్ 8వ స్థానం



**కర్నూలు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో పాస్ పర్సంటేజ్ పెరిగింది. గత 12 సంవత్సరాలలో ఎప్పుడూ లేనంతగా ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం వచ్చింది. పరీక్షా ఫలితాల్లో బాలికల ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రతి ఏడాది బాలుర కంటే బాలికలే మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. ఈసారి కార్పొరేట్ ప్రైవేటు కళాశాలలకంటే రెసిడెన్షియల్ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. కర్నూలు జిల్లాలో ప్రథమ సంవత్సరం సంవత్సరం లో 23169మంది పరీక్షలు రాయగా, 16,356 మంది ఉత్తీర్ణులై 73 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 14వ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం మొత్తం 19250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 16,077 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో 85 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, రాష్ట్ర స్థాయిలో జిల్లా 8వ స్థానాన్ని సాధించింది. గతేడాది ప్రథమ సంవత్సరంలో 73 శాతం నమోదు కాగా ప్రస్తుత సంవత్సరంలో కూడా అదే ఉత్తర్నత శాతం నమోదయింది. ద్వితీయ సంవత్సరంలో గతేడాది 83 శాతం నమోదు కాగా ప్రస్తుతం 85 ఉత్తీర్ణత శాతం నమోదు అయింది. గతంలో కంటే రెండు శాతం ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ విద్యా సంవత్సరం ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 97 ఉత్తీర్ణత నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో కూడా 97 నమోదయింది. సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమంలో 90 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 97 నమోదయింది. బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమంలో 97 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 100 నమోదయింది. కేజీబీవీలో ప్రథమ సంవత్సరంలో 84 ఉత్తీర్ణత నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది. ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రథమంలో 77 ఉత్తీర్ణత నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 85 నమోదయింది

## పోల్టిభ్యూరో సభ్యులుగా మంత్రి బిసి జనార్దనరెడ్డి

నంద్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి

తెలుగు దేశం పార్టి చేపట్టి పార్టి సంస్థాగత ఎన్నికలలో పోల్టిభ్యూరోను ప్రకటించగ అందులో రాష్ట్ర రోడ్డు భవనాలు పెటుబడులు,మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి చోటు కల్పించారు.బుదవరాము పార్టి పోల్టిభ్యూరో ,జాతీయ రాష్ట్ర కమిటిలను ప్రకటించింది. ఇందులో పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ మంత్రినారాలోకేష్, టిడిపి రాష్ట్ర అద్యక్షులుగా పల్లా శ్రీనివాస్‌ను నియమించారు. అలాగే సీనియర్‌లకు గౌరవము కొత్తవారికి అదవఖావాలు సామాజిక కోణం కోణంలో నూతనకమిటిల కూర్పు చేశారు. విదేయతకు ,కష్టపడే తత్వం ,అనుభవము లెక్కించి పదవులు ఇచ్చింది అదిష్టానము. అలాగే నామినెటెడ్ పదవులోల అవకావాలు రాని వారికి పార్టి పదవులు ద్వారా న్యాం చేసింది. అలాగే ఎంతో అనుభవము కష్టపడే స్వబావము ఉన్న రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడుల ,మౌళిక వసతుల శాఖమంత్రి బిసి జనార్దరెడ్డి కి రెండవ మారు పోలిటిబ్యూరోలో స్థానము కలించారు. దీనితో మంత్రి బిజి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకముతో పోల్టిబ్యూరో సభ్యులుగా నియమించినందుకు పార్టి జాతీయ అద్యక్షలు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ నారలోకేస్‌కు కృజ్ఞతుల చెప్పారు.



## ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసిన జిల్లా కలెక్టర్



**మహానంది, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన తిమ్మాపురం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా బుధవారం అకస్మికంగా తనిఖీచేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై సమగ్రంగా ఆరాతీశారు. సిబ్బంది నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇద్దరు వైద్యులు, ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్టు విధులకు హాజరుకాకపోవడంతో క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు. అలాగే పరిసరాల్లో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## కౌతాళంలో సబ్ కలెక్టర్ తనిఖీ



**కౌతాళం, 15 ఏప్రిల్ 2026, ప్రభాతవార్త:**

కౌతాళం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ (ఆర్ ఓ)కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కేసుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అధికారులు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా భూమి వివాదాలు, పట్టాదారు పాసుబుక్స్, రికార్డుల సవరణలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తూ, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రతి కేసును సమయపాలనతో పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవిచంద్ర, డిప్యూటీ రజనీకాంత్ రెడ్డి, ఆర్ ఐ, వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ గా బాధ్యతలు



**కౌతాళం, 15 ఏప్రిల్, ప్రభాతవార్త:**

కౌతాళం మండల నూతన ఎమ్మార్వోగా పి. రవిచంద్ర బాధ్యతలు స్వీకరించారు. గతంలో కర్నూల్ రూరల్ డిప్యూటీ తాసిల్దారుగా కౌతాడానికి తాసిల్దార్ గా బదిలీ రావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను సమయానికి పరిష్కరించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అన్ని రంగాల్లో అబివృద్ధి చేయడమే మా ధ్యేయం



**నంద్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:**

నంద్యాల నియోజక వర్గంను అన్ని రంగాల్లో అబివృద్ధి చేయడమే మా ద్యేయమని రాష్ట్ర న్యాయ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. బుదవారము పట్టణంలోని 32వ వార్డులో రూ 2.82 కోట్లతో చేపట్టనున్న అబివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ 32వ వార్డు (బొమ్మలసత్రముపరిది)గత కొంత కాలంలోగా ఉన్న రోడ్డు డ్రైనేజి సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూ 2.5కోట్లతో పటిష్ఠమైన సిమెంటు రోడ్డు మరియు డ్రైనేజి వ్యవస్థనెఉ నిర్మిస్తున్నామని అలాగే రాక పోకలకు ఇబ్బంది లేకుండా 32లోలతో కల్వర్టు కూడా మంజూరు చేశామన్నారు. ఈ పనుల్లో నాన్యత విషయములో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని అదికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. న్యా శాఖ మరియు మైనార్టి సంక్షేమ శాఖ మంత్రతిగా బాద్యతలు చేపట్టిన తర్వాత నియోజక వర్గ అబివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయిస్తున్నామని కేవలము మాటలకే పరిమితము కాకుండా క్షేత్రస్థాయిలో పనులు చేసి చూపిస్తున్నామన్నారు. వార్డు ప్రజలు కూడా అబివృద్ధి పనులను పర్యవేక్షించాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అయన కోరారు. కార్యక్రమలో యనండి ఫిరోజ్ 32వ వార్డు ఇంచార్జి కొండ శ్రీనివాస్‌యదవ్ బూతు ఇంచార్జి పోల్‌రెడ్డి మిద్దె వేశేని, ప్రసాదు సుబ్బయ్య, మహ్మద్,రాజేంద్ర రమణ, మరియు అర్‌అండ్‌బి రెవెన్యు మున్సుపల్ అదికారులు పాల్గొన్నారు.

# వీరశైవులకు అండగా ఉంటా..

**బసవేశ్వర సర్కిల్ ప్రారంభించిన మంత్రి టీజీ భరత్ గుప్తా**

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

వీరశైవులకు అన్ని విధాల అండగా ఉంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా చెప్పారు. కర్నూలులోని శ్రీరామ థియేటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బసవేశ్వర సర్కిల్ ను ఆయన ప్రారంబించారు. అనంతరం శ్రీరామ థియేటర్ లో నిర్వహించిన వీరశైవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ వీరశైవులు అడిగిన వెంటనే ఈ సర్కిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తన పరిధిలో ఉన్న పనులు చక చకా చేసేందుకు వీలు ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాలు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. వీరశైవుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కర్నూలులో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. అవుట్ డోర్ స్టేడియంలో రెండున్నర కోట్ల రూపాయలతో సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజా రాజధాని అమరావతి విషయంలో జగన్ కు మైండ్ ఎలా పనిచేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అన్ని పార్టీలు అమరావతికి మద్దతిస్తే.. జగన్ మాత్రం మావిగన్ అంటున్నారన్నారు. ఇలాంటి ఆలోచనా విధానం వలనే 11 సీట్లకు పడిపోయారన్నారు. బసవ భవన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు సహకారం అందిస్తానని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సాధికార సమితి స్టేట్ కన్వీనర్ శివరాజ్, వీరశైవ ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లికార్జునప్ప, సెక్రెటరీ చంద్రశేఖరప్ప, వీరశైవ కార్పొరేషన్ ఛైర్మన్ స్వప్న, మాజీ ఛైర్మన్ రుద్ర గౌడ్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి నగర అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.



# నేలకొరిగిన.. విద్యుత్ స్తంభాలు.. డీపులు

- తప్పిన పెను ప్రమాదం
- ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు







**గడివేముల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;**

సోలార్ ప్లాంట్‌కు సంబంధించిన ముడి పరికరాల లోడ్‌తో వెళ్తున్న వాహనానికి 11 కేవీ తీగలు తగలగా దానిని గమనించకుండా ఆ వాహనం వెళ్లడంతో విద్యుత్ తీగలు తెగి విద్యుత్ స్తంభాలు, డీప్‌లు నేలకొరిగాయి. వివరాల్లోకి వెళితే... మంగళవారంనాడు అర్ధరాత్రి 2 గంటల సమయంలో గడివేముల మండలంలోని ఎల్.కె.తండా గ్రామంలో ఐచర్ వాహనం సోలార్ ప్లాంట్ ముడి సరుకుల లోడుతో వెళ్తూఉండగా గ్రామంలో కిందకి వేలాడిన విద్యుత్ వైర్లను గమనించక వాటిని ఆ వాహనం లాక్కొని వెళ్లడంతో గ్రామంలోని విద్యుత్ సంబంధిత డీపులు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు నేలకొరిగాయి. ఈ సంఘటనతో గ్రామానికి చెందిన పలువురికి తృటిలో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో విద్యుత్ వైర్లను కిందికి వేలాడకుండా వాహనాల రాకపోకల సమయంలో విద్యుత్ వైర్లు ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే తమతమ ఇళ్లపై కూడా విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని, వాటిని కూడా గమనించి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**కర్నూల్ రూరల్ ఏప్రిల్ 15, ప్రభాతవార్త;**

వెంకయ్య పల్లె ఎల్లమ్మ ఆలయంలో హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ మండపం వద్ద. తాలూకా అర్బన్ పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దల సమక్షంలో. అధికారుల ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టగా. శ్రీవారి సేవా సమితి వారు పాల్గొన్నారు. ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా మొత్తం రూ.21,19,723 ఆదాయం వచ్చినట్టు కార్య నిర్వహణ అధికారి ఎం రాధాకృష్ణ తెలిపారు. పర్యవేక్షణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అన్వర్ ,ఆలయ అర్చకులు ,దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం అధికారికంగా జాబితా విడుదల చేసింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ "పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను. క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.



# గృహాగణన సర్వే పకడ్బందిగా నిర్వహించండి..!



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** జనగణన సర్వేను పకడ్బందిగా నిర్వహించడం ద్వారా ఖచ్చితమైన సమాచారం సేకరణ సాధ్యమవుతుందని అదే ప్రభుత్వ ప్రణాళికలకు పునాది అవుతుందని నగరపాలక అదనపు కమిషనర్, సిటి సెన్సస్ అఫీసర్ ఆర్జీవి, డిప్యూటి కమిషనర్, చార్జ్ అఫీసర్ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. భారత దేశ జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా నగరంలోని నిర్వహించనున్న ఇంటిగణన ప్రక్రియపై ఎన్యుమరేట్లు, సూపర్‌వైజర్లు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందికి ఇంధిగాంధీ మెమోరియల్ మున్సిపల్ స్కూల్ దామోదరం సంజీవయ్య మెమోరియల్ స్కూల్, డా.పిజె అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్స్‌లో శిక్షణ కార్యక్రమాలు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి గణనలో ప్రతివివరాన్ని నిశితంగా నమోదుచేయడం అత్యంత ముఖ్యమని సమగ్ర డేటా అధారంగా ప్రజలకు అవసరమైన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలుచేయవచ్చన్నారు. నగరంలో మొత్తం 490 మంది ఎన్యమరేటర్లు, 79 మంది సూపర్‌వైజర్లు, 28 మంది ఫీల్డ్ ట్రైనర్ల, ఇద్దరు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందిస్తున్నారని వివరించారు. ఈనెల 15 నుంచి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుంచి 23 వరకు రెండవ బ్యాచ్‌కు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహారించి సమగ్ర సమచార సేకరణలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెన్సస్ ఇంచార్జీ ఎస్ ఇశ్రాయేలు, పట్టణ ప్రణాళిక అధికారులు అంజాద్ బాష, హెడ్‌మాస్టర్ రెడ్డిపోగు విజయనిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా స్థాపనకు భూమిపూజ



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** మండలంలోని హానవాల్ గ్రామంలో బుధవారం జనసేన పార్టీ జెండా స్థాపనకు పార్టీ ఆదోని ఇన్‌చార్జి మల్లప్ప ఆదేశాల మేరకు స్థానిక నాయకులు భూమిపూజ చేశారు. జనసేన పార్టీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పి.ఎస్.జయరాం, నాగరాజు చేతులమీదుగా భూమిపూజ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు యం.పులిరాజు మాట్లాడుతూ మల్లప్పన్న ప్రజల మనసులు గెలచుకున్న నాయకుడిగా ప్రతి కుటుంబానికి దగ్గరగా ఉండే వ్యక్తి అని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువతకు అవకాశాల కల్పనలో జనసేన పార్టీ కట్టుబడి ఉందన్నారు. హానవాల్ గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. నాయకులు ఆర్.రాము, గౌస్, వలిబాషా, గ్రామ నాయకులు నాగరాజు, సావలి చిన్నప్ప, ఈషా మిద్దిన్, చిన్న, ముదుకప్ప, లక్ష్మన్న, గాదిలింగప్ప, నరసప్ప, నాన్నావలి, మస్తానప్ప, గోవిందు, బాబు, రమేష్, శశికుమార్ ఉపాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకు సాదించిన నంద్యాల విద్యార్థినీ

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్తప్రతినిధి :** ఈ రోజు ప్రకటించిన ఇంటర్ పరీక్ష పలితాల్లో నంద్యాలకు చెందిన పవిత్ర స్టేట్ ర్యాంకు సాదించివంది. ఇంటరు యంఈసి విభాగములో నంద్యాలకు చెందిన పవిత్ర ఏంజెలిన్ 495 మార్కులు సాదించి రాష్ట్ర లో ప్రధమ స్థానము లో నిలిచారు.. పవిత్ర తల్లిదండ్రుు సాదరాణ రైతు కుటుంబానిక చెందిన వారు పవిత్ర ఈ విజయం సాదించ,డముపట్ల పలువురు సంతోషమయు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థినిలు..

**కర్నూలు విద్య, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని 26 కస్తూరిబాగాంధీ విద్యాలయాల్లో 2025-26 సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ నందు 89.31 శాతం, ఇంటర్ సెకండియర్ 95.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ, ఎంపీసీ గ్రూపుల నందు కెజిబివి తుగ్గలి, గూడూరు నందు అత్యధికంగా 975 మార్కులు, కల్లూరు కేజీబివి ఒకేషనల్ గ్రూప్ నందు 990 మార్కులు సాధించడం జరిగింది. కర్నూలు జిల్లాలో 16 కేజీబివి కళాశాలల నందు వందశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త డా.ఎన్‌బి లోకరాజు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పాములపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాల్లో పాములపాడు మోడల్‌స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సెకండియర్ ఎంపీసీలో పి కవిత 966/1000 మార్కులు సాధించారు. సెకండర్ బైపీసీ కె సృతి 973/1000 మార్కులు సాధించారు. సెకండియర్ సీఈసీ ఎస్ సాహిదా 955/1000 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీ రాంచరణ్ 460/470 మార్కులు, ఫస్టియర్ బైపీసీ మహాలక్ష్మీ 446/455 మార్కులు, ఫస్టియర్ సీఈసీ ఐశ్వర్య 444/500 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ సెకండియర్ 100 శాతం ఉత్తీర్ణత సాధించగా ఫస్టియర్‌లో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల టాపర్‌లుగా నిలిచిన వీరిని ప్రిన్సిపాల్ నాగరవీం ద్ర అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ కె స్వరూప రాణి 971/100 మార్కులు, ఎం సంజన్న 925/1000 మార్కులు, సెకండియర్ ఎంపీసీ వి సంపత్‌కుమార్ 888/1000 మార్కులు, ఫస్టియర్ ఎంపీసీ బి వర్షణి 432/470 మార్కులు, ఫస్టియర్ బైపీసీ తనుజా రాణి 412/455 మార్కులు, జి అశ్విణ్ 402/455 మార్కులు సాధించి కళాశాల టాపర్‌లుగా నిలిచారు. సెకండియర్ 91 శాతం ఉత్తీర్ణత సాధించగా ఫస్టియర్‌లో 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్‌ను అభినందించారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



**కొత్తపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తహాశీల్దార్ ఉమా రాణి సిబ్బందికి సూచించారు. ఆమె బుధవారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామ స్వర్ణ సచివాలయాన్ని తనిఖీచేశారు. ఈతనిఖీల్లో పలు దస్త్రాలు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తు నిర్ణిత సమయంలోపు సర్వేలు వివిధ రకాల పనులు పూర్తిఅయ్యేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరుశాతం పెంచాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది సచివాలయం ఇరుకుభవనంలో ఇబ్బందులు పడుతున్నామని తహాశీల్దార్ దృష్టికి తెచ్చారు. ఆమె సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్వో వేణుగోపాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరిసిన ఆదర్శ ఆణిముత్యాలు

**రుద్రవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాల వలే ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం విడుదల అయిన ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభచూపి మా ఆదర్శపాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారన్నారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో కావ్య 978 మార్కులతో మండలంలో మొదటిస్థానం. జిల్లాలో రెండవస్థానంలో నిలిచిందన్నారు. బైపీసీలో సంధ్య 956 మార్కులతో మండలంలో రెండవస్థానం, బైపీసీలో సునీత 937 మార్కులతో మూడవస్థానం, సీఈసీలో భార్గవి 878 మార్కులతో నాల్గవస్థానంలో నిలిచినందుకు మా పాఠశాలకు గర్వకారణంగా ఉందన్నారు. ఇంటర్ ఫస్టియర్ సీఈసీలో గురు దివ్య 449 మార్కులు, ఎంపీసీలో లింగమ్మ 432 మార్కులు సాధించి ఫస్టియర్‌లో ఉత్తమ ప్రతిభచూపారన్నారు. ఈవిజయాలకు మా ఆదర్శపాఠశాలలో నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది ఉత్తమ ప్రతిభచూపిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు సాధించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించేవిధంగా కృషిచేస్తామన్నారు.

## కౌమార గర్భాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**కౌతాళం, ఏప్రిల్ 15 , ప్రభాతవార్త:** కౌతాళం మండల కేంద్రమై నకర్నూలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమార గర్భాలు, బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదోని డివిజన్‌లోని కౌతాళం మండలంలో ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ నేతృత్వంలో, సీడీపీవో రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రచార రథం ద్వారా కళాజాత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో గోపాల్ మాట్లాడుతూ, బాలికలు విద్యలో ఎదిగినప్పుడే సమాజంలో ఉన్న బాల్య వివాహాల వంటి సామాజిక దురాచారాలను అరికట్టవచ్చని తెలిపారు. నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో, అంతరిక్షం వరకు ప్రగతి సాధిస్తున్నారని, అందువల్ల బాలికలను భారంగా కాకుండా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కళాజాత బృందాలు పాటలు, నాటికలు, నృత్యాలు, నినాదాల ద్వారా కౌమార గర్భాలు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాయి. జిల్లా కౌమార గర్భాల విషయంలో రెండో స్థానంలో ఉండటంతో, కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.“బేటీ బచావో - బేటీ పడావో” సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లతూ, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్, సిడిపిఒ రాజేశ్వరి, సూపర్వైజర్ అఖిల , చంద్రావతి,గోవిందమ్మ, అంగన్వాడి టీచర్, సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, రాజనంద పాల్గొన్నారు.

## రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులుగా మాజీ ఎంపి



**కోడుమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా కర్నూలు మాజీ ఎంపి డాక్టర సంజీవ కుమార్ ఎంపిక పట్ల పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. కర్నూలు జిల్లాలో టీడీపీ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా నేడు డాక్టర్ సంజీవ కుమార్‌ను ఎంపిక చేయడం జరిగిందని కోడుమూరు మండల టీడీపీ నాయకులు పద్మశాలి సంఘం నాయకులు రమేష్ తెలిపారు. ఈ ప్రాంతంలో అత్య ధిక శాతం ఉన్న బిసీలను అంతా ఒకేతాటిపై తెచ్చిరాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించేందుకు నేడు రాష్ట్ర టీడీపీ కీలక నేతలు డాక్టర్ సంజీవ కుమార్‌ను ఎంపిక చేశారన్నారు. ఈ భాధ్యతను తమ నేత ఎంతో శాయక్తులతో కృషి చేసి టీడీపీని ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ ఎంపికను నేడు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృవీకరించారన్నారు. డాక్టర్ సంజీవ కుమార్ ముఖ్యమంత్రిని కలిసిరావడం జరిగిందన్నారు. తమ నేతపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయమని ఊరురూ టీడీపీ నాయకులను,కార్యకర్తలను కలిసి పార్టీ బలాన్ని పెంచడమే తమ లక్ష్యంగా ఎంచుకుంటామన్నారు.

## జాతీయ స్థాయి ఎవరెస్ట్ బేస్‌లైన్ క్యాంపుకు డి.మౌలాలి



**గడివేముల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి డి.మౌలాలి జాతీయ స్థాయి ఎవరెస్ట్ బేస్‌లైన్ క్యాంపుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారంనాడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ముఖాముఖీ కార్యక్రమంలో విద్యార్థి పాల్గొన్నాడని తెలిపారు. నంద్యాలలో జరిగిన ఎవరెస్ట్ బేస్ లైన్ క్యాంపు జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొని జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం జరిగిందన్నారు. అక్కడి నుంచి గండికోటలో జరిగిన 25 రోజుల ట్రైనింగ్ తర్వాత కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జమ్మూకాశ్మీర్ లడక్‌లో జరిగే పది రోజుల ట్రైనింగ్ క్యాంపుకు ఎన్నికయ్యాడని చెప్పారు. నేపాల్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి ఎవరెస్ట్ బేస్ లైన్ క్యాంపుకు ఎని న్నికైనట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి 20 మంది క్రీడాకారులను ఎన్నుకోగా అందులో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ఏడు మంది సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందంతో పాటు భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.పకీర్‌సాహెబ్, ఎ.ఆంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.

## లోకేష్ ను కలిసిన చిన్నకడబూరు విద్యార్థిని



**పెద్దకడబూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నకడబూరు గ్రామానికి చెందిన కలగట్ల భీమిరెడ్డి , అయ్యమ్మ దంపతుల కూతురు శివలక్ష్మి బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేషను కలిశారు శివలక్ష్మి నేపాల్ లో ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కడానికి ఎన్నికయ్యారు నేపాల్ బయలుదేరే ముందు నారా లోకేషను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని ఆమె కుటుంబ సభ్యులు విలేకరులకు తెలిపారు శివలక్ష్మి ని లోకేష్ అభినందిస్తూ విజయంతో రాష్ట్రానికి తిరిగి రావాలని శివలక్ష్మి ని కోరినట్లు వారు తెలిపారు గ్రామీణ ప్రాంతం నుండి ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కడానికి ఎన్నికైన శివలక్ష్మి ని చిన్నకడబూరు గ్రామస్తులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాటు పలువురు మండల ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల గ్రామాలు చేర్పులు మార్పులు

**ఆత్మకూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆయా, అంగన్వాడీ కార్యకర్తల ఖాళీగా ఉన్న పోస్టులనుభర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం జరుగుతున్న విషయం పాఠకులకు అందరికీ తెలిసిందే బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మూడు గ్రామాలలో ఆయా, పోస్టుల వివరాలలో చెరుపులు, మార్పులు, చేయడం జరిగిందని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు శిశుసంక్షేమ అభివృద్ధి అధికారిని ఎస్. కోటేశ్వరి ఓ ప్రకటన ద్వారా మీడియాకు వివరాలు వెల్లడించారు ఆత్మకూరు మండల పరిధిలోని నల్ల కాలువ అంగన్వాడి కేంద్రం ఎస్టి కి ఆయా పోస్టు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం స్వీకరిస్తామని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కోటేశ్వరి తెలిపారు వీటితోపాటు బాపనంతాపురం గ్రామం అంగన్వాడి ఆయా ఎస్సీ 3 అభ్యర్థుల నుంచి దరఖాస్తు స్వీకరిసున్నట్లు తెలిపారు మహానంది మండలంలోని బసాపురం చెలిమ అంగన్వాడి ఆయా ఎస్సీ 2 అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలియజేశారు ఆత్మకూరు మండలంలో 2 గ్రామాలు, మహానంది మండలంలో ఒకగ్రామంలో చెరుపులు మార్పులు జరిగినట్లు వెల్లడించారు.రోస్టర్ పద్ధతిలో అంగ న్వాడి కార్యకర్తలు ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు ఇచ్చిన వివరాలలో అభ్యర్థులు అధికారులు ఇచ్చిన సమయంలోపు పూర్తిస్థాయిలో అభ్యర్థుల సర్టిఫికెట్లతో జిరాక్స్ కాపీలపై గజిటెడ్‌తో సంతకం చేయించి అభ్యర్థులు తమవివరాలను అందించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టుఅధికారిని ఎస్.కోటేశ్వరి తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాలు విడుదల : బాలికలదే పై చేయి..

**వెల్దుర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినీలదే పై చేయిగా నిలిచి ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు సీనియర్ బైపీసీలో అరుణ 987/1000 మార్కులతో మండల టాపర్గా నిలిచింది. 981 మార్కులతో సుధారాణి, 978 మార్కులతో స్పందన, వెన్నెల తర్వాత స్థానాల్లో నిలిచారు. సీనియర్ ఎంపీసీలో ప్రసన్న 978, గీతాంజలి 974, ఆదిలక్ష్మి 970 మార్కులతో టాపర్లుగా నిలిచారు. షేక్.మెహేక్ జహ కు ఇంటర్మీడియట్ బైపిసి గ్రూప్లో వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వెయ్యి మార్కులకు 958 మార్కులు వచ్చాయి. ఈమె కాలేజ్ టాపర్ గా నిలిచింది. కేజీబీవీలో లిఖిత, గాయత్రి,కావ్యశ్రీలు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు. వీరిని ఎంఈఓ లు ఇందిర, రమేష్ లు, అంబేద్కర్ గురుకులం, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు లక్ష్మీ ప్రసూన, షాకిర బేగం, నాగభూషణం రెడ్డి తదితరులు అభినందించారు.

## జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

**కర్నూలు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌ను 2026-27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ జీవో ఎం.ఎస్ నెం. 43ను జారీ చేసినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. ఈ పథకం కింద అక్రిడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరూ తమ ప్రీమియం వాటాగా రూ.1,250ను వెబ్‌సైట్ ద్వారా నిర్ణీత ఖాతాకు చెల్లించి లబ్ధి పొందాలని సూచించారు. మొత్తం ప్రీమియం రూ.2,500 కాగా, ఇందులో జర్నలిస్టు వాటా రూ.1,250, ప్రభుత్వం వాటా రూ.1,250 చెల్లిస్తుంది. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానాతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించాలి. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఫోటోలు, జేపీజి ఫార్మాట్‌లో జిరాక్స్ కాపీలను సమర్పించాల్సి ఉంటుంది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ రెండవ అంతస్తులో ఉన్న సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయం లేదా జిల్లా కేంద్రాల్లోని సంబంధిత కార్యాలయాలకు పత్రాలు అందజేయాలని సూచించారు. ఈ హెల్త్ స్కీమ్ జర్నలిస్టు, భార్య లేదా భర్త, పిల్లలు, అలాగే జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు వర్తిస్తుందని తెలిపారు.

## జిల్లాలో సెకండ్ ప్లేస్ సాధించిన ఎల్ హేమలత

**డోన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్ష ఫలితాల్లో డోన్ మోడల్ స్కూల్ చదువుతున్న ఎల్ హేమలత 1000 కి 981 మార్కులు సాధించి నంద్యాల జిల్లాలోని ఉన్న అన్ని మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థిలలో జిల్లా సెకండ్ టాపర్గా డోన్ మోడల్ స్కూల్ కి చెందిన హేమలత మార్కులు సాధించడం గర్వంగా ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసు లు సంతోషం వ్యక్తం చేశారు వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం గ్రామం చెందిన హేమలత ను అమ్మాయి తల్లిదండ్రులును కూడా ఆయన అభినందించారు హేమలత వల్ల డోన్ మోడల్ స్కూల్ కి గుర్తింపు సంపాదించి పెట్టిందని ఆమెను కొనియాడారు హేమలతను ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో ప్రతి స్టూడెంట్ ప్రతిభను సాధించాలని కోరారు ముఖ్యంగా హేమలతను వారి తల్లిదండ్రులను అభినందించారు అదేవిధంగా ఓవరాల్ గా రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 74 సాధించారని పేర్కొన్నారు.

## కుక్క కాటుకు వ్యాక్సిన్ తప్పనిసరి..



**చాగలమర్రి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కుక్క, పాము, తేలు తదితర విషపూరితమైన జంతువులు క్రిమి కీటకాలు కరిస్తే వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం మల్లె వేముల గ్రామంలో సచివాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుక్క కాటు ఏమి కాదని నిర్లక్ష్యం చేస్తే రేబిస్ గా మారి మరణం సంభవిస్తుందన్నారు. కుక్క కరిచిన వెంటనే సబ్బుతో కడిగి సంబంధిత ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు సూచించిన మేరకు ఇంజక్షన్లు వేయించుకోవాలన్నారు. కుక్క లాలాజలం రక్తంలో చేరి రేబిస్ గా మారుతుందని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణానికి ముప్పు ఉంటుందన్నారు. పాము కాటుకు తేలు కాటుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త లీలావతి, ఆశా వర్కర్ ప్రమీల, గ్రామస్తులు హాజరయ్యారు.

## ఇంటర్ ఫలితాల్లో కేజీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**బనగానపల్లె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్య మండలి నిర్వహించిన 2026 పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో బనగానపల్లె పట్టణంలోని కేజీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ కంకర రామచంద్రారెడ్డి తెలిపారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ఆర్. జమీలాబీ 976/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, బైపీసీ విభాగంలో ఎస్. సుహానా 935 మార్కులు, సిఈసి విభాగంలో ఎస్. సమీరా 876 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో బి. జయశ్రీ 449/470 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో ఎస్. అతియా సమీన్ 434/455 మార్కులు, సిఈసి విభాగంలో ఈ. మధులత 466/500 మార్కులు సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. ఈ విజయాలకు కారణమైన ప్రిన్సిపల్ సదాశివమూర్తి, అధ్యాపక బృందం, తల్లిదండ్రులను కరస్పాండెంట్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## ఘనంగా సిఐ, ఎస్‌ఐలకు సన్మానం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** తర్తూరు శ్రీ రంగనాదజస్వామి జాతర అందరి సహకారంతో విజయవంతం కావడంతో దేవాలయ చైర్మెన్ మండడి నారాయణరెడ్డి, టిడిపి నాయకులు రమణారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామస్థులు రూరల్ సిఐ సుబ్రమణ్యం, ఎస్‌ఐ మల్లికార్జున్ లను బుదవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ సిఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ముందు నుంచి ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేయడం వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదన్నారు. భక్తులు శ్రీస్వామి వారికి మొక్కులు చెల్లించి సంతోషంగా తిరిగి వెళ్లారన్నారు. అదే విధంగా జాతరలో భందోబస్తు నిర్వహించిన పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సుమ్రమణ్యం మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. భద్రతా విధుల్లో సిబ్బందిని ఎప్పటికపుడు అప్రమత్తం చేసిన ఎస్‌ఐ మల్లికార్జునను ఆయన అభినందించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు పుల్లన్న చిన్న స్వాములు, మాజీ ఉపసర్పంచ్ శివ కృష్ణారెడ్డి, పోతుల మహేశ్వరరెడ్డి,దొరబాబు రెడ్డి, శ్రీనివాసగౌడు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో చిప్పగిరి కళాశాలకు ప్రథమ స్థానం

**చిప్పగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం సంబంధించి జిల్లాలో చిప్పగిరి కళాశాలకు ప్రథమ స్థానం లభించింది.బుధవారం కళాశాల ప్రిన్సిపల్ వరదరాజులు మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఫలితాలు వివరాలను విలేఖర్లకు వెల్లడించారు. చిప్పగిరి కళాశాల నుండి ఇంటర్ మొదటి సంవత్సరం మొత్తం పరీక్షలకు 85 మంది హాజరు కాగా 46 మంది ఉత్తీర్ణులై, 54.11 సాధించగా,ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 35 మంది హాజరుకాగా 31 మంది ఉత్తీర్ణులై 88.57 సాధించినట్లు తెలిపారు. కళాశాలకు చెందిన హోతూరు ఐశ్వర్య 781/1000, సీనియర్ బైపిసి,బోయ భారతి 761/1000 సీనియర్ బైపీసీ,కేసరి లావణ్య 403/455 సీనియర్ బైపిసి,మూలగిరి స్రవంతి 403/455 అధిక మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ వరదరాజులు,లెక్చరర్ సుధీర్ వివరించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అధిక మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడంపట్ల విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన థెరిసా కళాశాల విద్యార్థులు



**ఆత్మకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థినీ స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన ఘనత దక్కిందని కళాశాల డైరెక్టర్ గోపిశెట్టి సాయి ప్రణీత్ గోపిశెట్టి వసుంధరలు పేర్కొన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రెండవ సంవత్సరం ఎంపీసీ వి భాగంలో ఆవుల వెంకట గౌరీ 989/1000, పి చరణ్ 980/1000, బైపీసీ విభాగంలో బి సుప్రజ 986/1000, పి రామ్ చరణ్ సాయి 982/1000, జివి హరినాథ్ రెడ్డి 975/1000, సీఈసీ విభాగంలో ఎస్ రప్సానా 945/1000, బి సుశీలమ్మ 921/1000, ఎస్ ఆయేషా మహిక్ 880/1000, లీలిగి( ఒకేషనల్) విభాగంలో బి అనూష 934/1000, బి అంబిక భాయి 860, ఎం నితిన్ 830 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాలలో తాలూకా మొదటి స్థానంలో నిలిచారు. ఎంపీసీ విభా గంలో ఎస్ సజాఫా 458/470, ఆర్ ముఖీద్ 457/470, బి అపరంజి 457/470, ఎన్ రహిమ 456/470, బైపీసీ విభాగంలో ఎస్ తనూశ్రీ 449/455 బి మిథిల 445/455 ఎం జుబేరియా 443/455, వి శ్రావణి 440, పి శిరీష 440/455, సీఈసీ విభాగంలో ఎస్ ముర్తుజాబి 462/500, కె అంజలి 451/500 కె ఎండి రియాజ్ 440/500 మరియు లీలిగి (ఒకేషనల్) విభాగంలో ఎం జయలక్ష్మి 457/500, ఎం పల్లవి 433/500, సి విజయ్ 422/500 మార్కులు సాధించారన్నారు. రెండవ సంవత్సరంలో 41 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారు. మొదటి సంవత్సరం 62 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లి దండ్రులకు తెరిసా కళాశాల నుంచి అభినందనలు తెలియజేశారు.

## బనగానపల్లెలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు



**బనగానపల్లె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా బనగానపల్లె పట్టణంలో రెండవ రోజు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రజల్లో అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కే సత్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమాల భాగంగా పట్టణంలోని ఏపీఎస్‌ఆర్టీసీ బస్టాండ్, డిపో, రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు సర్కిల్, సినిమా థియేటర్లు, బుడగ జంగాల కాలనీలో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యక్షంగా సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు భయపడకుండా ఎలా స్పందించాలి, తక్షణ చర్యలు ఎలా తీసుకోవాలి, అగ్ని వ్యాప్తిని ఎలా నియంత్రించాలి వంటి అంశాలపై స్పష్టంగా వివరించారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్తలు ఎంత ముఖ్యమో తెలియజేస్తూ ప్రదర్శనల రూపంలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇళ్లలో గ్యాస్ సిలిండర్ల వినియోగంలో పాటించాల్సిన భద్రతా నియమాలను వివరించారు. గ్యాస్ లీకేజీ సంభవించినప్పుడు వెంటనే చేయాల్సిన చర్యలు, విద్యుత్ స్విచ్‌లను ఆన్ చేయకూడదని, అగ్ని వనరులను దూరంగా ఉంచాలని వంటి ముఖ్య సూచనలు ప్రజలకు అందించారు. ఈ అవగాహన కార్యక్రమానికి స్థానిక ప్రజలు మంచి స్పందన చూపించారు. ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై చైతన్యం పెంపొందించడం, అప్రమత్తతను పెంచడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని అగ్నిమాపక అధికారులు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్రాధికారి కే. సత్యం, లీడింగ్ ఫైర్‌మాన్ కే. శ్రీనివాసులు, ఫైర్‌మాన్ కాశీశ్వరుడు, వెంకటేశ్వర్లు, బాలరాజు, రాజశేఖర్, డ్రైవర్ ఆపరేటర్ గండికోట రామకృష్ణ తదితర అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణకు పౌష్టికాహారం అవసరం..



**చాగలమర్రి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మాతా శిశు సంరక్షణకు పౌష్టికాహారం అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల తెలిపారు. చాగలమర్రిలోని అంగన్వాడి కేంద్రాలలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన ఆకుకూరలు, కాయగూరలు, ఇంటి వంటలతో మాతా శిశు ఆరోగ్యాలు సంతుష్టిగా ఉంటాయన్నారు. స్పైసీ ఫుడ్ ద్వారా పిల్లలకు అనారోగ్యం కలుగుతుందని ఇంత చేసిన వంట, పౌష్టికాహారం అందించాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసన్న, ఆరోగ్య కార్యకర్త ఆదిలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఉన్నారు.

## చదువుకి పేదరికం అడ్డు రాదు..



**డోన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** చదువుకు పేదరికం అడ్డు రాదని నిరుపేద కుటుంబానికి చెందిన కురుమెట్ల హిమవంతు మాధవ్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కుల ప్లాను 953 మార్కులు సాధించి నట్లు పెద్ద నాన్న కురుమట్ల నారాయణ అభినందించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణం చెందిన కురుమెట్ల తండ్రి కృష్ణంరాజు తల్లి లావణ్య దంపతుల కుమారుడు ప్రతిభను కనబరిచినందుకు అభినందించారు అన్నమయ్య జిల్లాలోని గ్యారంపల్లె నందు గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ నందు చదువుతూ బుధవారం ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభను కనబరిచినందుకు అభినందించారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలకు అవగాహన



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఎమ్మిగనూరు అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు కొనసాగుతున్న ఈ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు పలు ప్రాంతాల్లో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఎమ్మిగనూరులోని శివ సర్కిల్ వద్ద అగ్నిమాపక సిబ్బంది మరియు కేంద్రాధికారి జి. రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై వివరాలు తెలియజేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ డి.లీ. నాయుడు,డిప్యూటీ మేనేజర్ కే. వరప్రసాద్, మెకానిక్ సూపర్వైజర్ టి. గంగన్న, ఎస్.డి.ఐ వి.నాగరాజు తదితరులతో కలిసి ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్ స్టాండ్ వద్ద ప్రయాణికులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచి, ఆవరణంలో వాల్ పోస్టర్లు అతికించారు. గుడ్ బేస్ పాఠశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు అగ్నిమాపకశాఖ పాత్ర అనే అంశంపై వ్యాసరచనపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అగ్ని భద్రతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అగ్నిమాపక కేంద్రాధికారి జి. రామాంజనేయులు తెలిపారు.

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా



**ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సోగనూరు, టీఎస్ కూలూరు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తిత్వం చేశారు. మండల పరిధిలోని టి ఎస్ కులూరు, సొగనూర్ గ్రామ ప్రజలు త్రాగు నీటి కోసం గ్రామ ప్రజలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక భర్త బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి సోగనూరు, టీఎస్ కూలూరు గ్రామాలకుమంచి నీటి సరఫరా చేయించారు. దీంతో గ్రామ ప్రజలకు తాత్కాలికంగా తాగునీటి సమస్య లభించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బుట్టా ఫౌండేషన్‌కు మరియు బుట్టా కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాలలల్లో.. విద్యార్థుల ప్రతిభ..!

– తీరు మారని ప్రభుత్వ కళాశాల ఫలితాలు.. – ప్రైవేట్ కళాశాలల్లో సత్తా చాటిన విద్యార్థులు – మండల టాపర్‌గా ఎం.శ్రావణి




**కోడుమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ఈ ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలల్లో విద్యార్థులు ప్రతిభను చాటారు. అయితే ఎప్పటిల్లాగే ప్రస్తుత ఏడాది కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఎ.పి మోడల్ స్కూల్స్‌లో జరిగిన ఇంటర్ ఫలితాలల్లో ఫలితాలు నిరాశపర్చడం గమనార్హం. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 119 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 40 మంది ఉత్తీర్ణులతో 33 శాతంను రాబట్టగలిగారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో కళాశాల నుంచి 60 మంది పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణులై 57 శాతంతో రాణించారు. అదే విధంగా స్థానిక ఎపి మోడల్ స్కూల్‌ల్లో మొదటి సంవత్సరంలో 52 శాతం,ద్వితీయ సంవత్సరంలో 66 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఇది ఇలా ఉంటే కోడుమూరు పట్టణంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ ఫలితాలు గణనీయంగా తగ్గిపోవడం శోచనీయం. అందుకే ప్రభుత్వ కళాశాలల్లో చదువులు చదివిస్తే తమ పిల్లలకు ఉత్తీర్ణులు కాలేరనే అపోహాలు వచ్చాయి. అందుకే కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాల నుంచి భారీగా ప్రైవైట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల తల్లీదండ్రులు చదివించే పరిస్థితికి రావడం విచారకరం. ఇక స్తోమత లేని విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ కళాశాలల్లో చదువుల సాగించడంతో వారికి ఇక్కడతోనే చదువులను ముగించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడడం శోచనీయం. అందుకే వారికి ఉన్నత చదువులకు రాణించలేక పోతున్నారన్న విమర్శలు కూడా గుప్పుమంటున్నాయి. ఏటా ప్రభుత్వ కళాశాలల్లో పడిపోతున్న ఉత్తీర్ణత శాతంపై జిల్లా ఉన్నతాధికారుల నుంచి కూడా ఎలాంటి చర్యలు లేక పోవడంతోనే ఇక్కడ చదువులు నల్లేరుపై నడకలా సాగుతున్నాయని చెప్పకతప్పదు.

**మండల టాపర్‌గా శ్రావణి :** స్థానిక కెవిఆర్ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో ఎం.శ్రావణీ 967 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిల్చారు. అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీసి గ్రూపులో ఎ.సానియా 449 మార్కులు,బైపీసీలో సి.బి మహేష్ 438,రోహన 417,బష్‌రూన్ బాను 414 మార్కులు సాధించారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా కెవిఆర్ కళాశాలల్లో విద్యార్థులు ప్రభంజనం చాటడంతో కళాశాల యాజమాన్యం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ గోట్ల శేఖర్,విజయ్‌లు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే కోడుమూరుకు చెందిన కె.అక్కిల కర్నూలులో ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదివి 947 మార్కులు సాధించి అందరి మన్ననలు పొందింది.అలాగే రూపా వినోలికా 982 మార్కులు సాధించి కోడుమూరుకు ఖ్యాతిని చాటిందనే చెప్పాలి.

## ఇంటర్ ఫలితాల్లో ఏపీ మాడల్ పాఠశాల85 శాతం

**వెలుగోడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంలో బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో వెలుగోడు మాడల్ పాఠశాల 85 శాతం ఉత్తీర్ణత సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ నళిని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో బైపీసీ గ్రూప్‌కు చెందిన భవిత 980 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో అదే గ్రూప్‌కు చెందిన వింజమూరి సిద్దాంతి బ్రహ్మణీ 966 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో ఎంపీసీకి చెందిన అల్తాఫ్ 959 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారనా న్నరు. మొదటి సంవత్సరంలో 85శాతం, ద్వితీయ సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పాఠశాలలో 85 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అమె అభినందిచారు. అధ్యాపకులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

**మద్దికెర, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ;** మద్దికెర మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో డివిజన్ స్థాయిలో మొదటి స్థానంతో శ్రీ విద్యాసాయి జూనియర్ కళాశాలలో గడ్డం తులసి డివిజన్ స్థాయిలో 482 మార్కులు సాధించింది. అలాగే ఫర్హానా ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 986 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఎంపీసీలో మౌనిక 961 మార్కులు, బైపీసీలో భారతి 938 మార్కులు, భానుతేజ 876 మార్కులతో విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో ఉషారాణి 960 మార్కులు, కావేరి 933 మార్కులు, మొదటి సంవత్సరంలో శృతి 436 మార్కులు, సంధ్య 423 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి తెలిపారు.

## ఇంటరు పలితాల్లో అంబేద్కర్ గురుకాల బాలికల హవా

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి ఇంటరు మొదటి రెండవ సంవత్సర పలితాలో కోవెలకుంట్ల పట్టణంలో అంబేద్కర్ గురుకుల బాలికలదే పై చెయ్యిగనిలిచారు. ఈ ఏడాది ఇంటరు పరీక్షలకు గురుకుల బాలికల పాఠశాల నుండి మొత్తం 67 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా ఇందులో ఇద్దరు మాత్రమే తప్పారు మిగతా 65 మంది బాలికలు అత్యందిక మార్కులతో విజయ దంకా మ్రోగించారు. ఇందులో స్పందన అనే బాలిక రెండవ సంవత్సరము బైపిసిలో 979 మార్కులు సాదించారు అలాగే యంపిసిలో దేవకీ 964 మార్కులు సాదించారు ప్రభుత్వం కాలేజిలోలో 57శాతము మాత్రమే పాస్. కోవెలకుంట్ల ప్రభుత్వం జూనియర్ కాలేజిలో ఇద్దరు మాత్రమే అదిక మార్కులు సాదించారు అందులో యంపిపిస రెండ సంవత్సరములో లక్ష్మి నరసింహ 983మార్కులు సాదించారు. అలాగే మొదటి సంవత్సరములో శోబాఅక్షయయంపిసిలో 455 మార్కులు సాదించారు. మిగతా వివరాలోకి వెళ్లితే రెండవ సంవత్సరములో మొత్తం 31 మంది వ్రాస్తే 18మంది పాస్, బైపిసిలో 29మంది హాజరు అయితే 18, సిఈసిలో 28గాను 19మంది, హెచ్‌ఈసిలో 34గాను 15మంది మాత్రమే పాస్ 57శాతము సాదించారు. అలాగే మొదటి సంవత్సరము యంపిపిసిలో 29గాను 17మంది. బైపిసిలో 46కు 21మంది, సిఈసిలో 35కు 14మంది,హెచ్‌ఈసిలో 26మందికి 10 మొత్తం 136కు గాను 62మంది మాత్రమే పాస్ అయ్యారు. ఇకె కేషనల్ కోర్సులో అద్దులో రెండవ సంవత్సరములో 15మంద గాను 11మంది యంపిడిమెచ్ డబ్యు 53గాను 48 మంది,మొత్తం 190కి 129మంది పాస్ అయ్యారు. ఇర మొదటి సంవత్సరములో ఆట్స్‌లో 29మందికి గాను 14మంది, యంపిహెచ్‌డబ్యు 44గాను 30మంది మొత్తం 73కుగాను 44మంది అతి కష్మటు మీద పాస్ అయ్యారు.

## 17వ సిఐటియు రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలి




**పగిడ్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** 17వ సిఐటియు రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్ సాహెబ్ కోరారు. ఈ నెల 17,18, 19, తేదీలలో నంద్యాలలో జరిగే సిఐటియు 17వ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలనీ కోరుతూ బుధవారం పగిడ్యాల మండలం నెహ్రూనగర్, ముచ్చుమర్రి, బీరవోలు, పగిడ్యాల, లక్ష్మాపురం ప్రాతకోట గ్రామాలలో జీపుజాతను నిర్వహించారు. గంధం ఉశేనమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం అందోళనలు కార్మికహక్కులు సంక్షేమంతోపాటు ప్రభుత్వరంగ సంస్థలు దేశీయపరిశ్రమల రక్షణ స్వభావన కోసం నిర్వహిస్తుందన్నారు. ప్రతి గ్రామంలోఉపాధిహామీ పనులు కల్పించాలనీ పెండింగ్ బిల్లులు చెల్లించాలనా న్నరు. స్కీంవర్కర్లకు కనీసం వేతనం అమలు చేయాలన్నారు. ఈ జీప్ జాతలో సిఐటియు జిల్లా నాయకులు టి.ఓబులేసు, వేణుగోపాల్, పాండుర, మద్దమ్మ, నాగమ్మ రమణ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రూట్స్ గ్లోబల్ కళాశాల ప్రభంజనం



**ఆదోనిటౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తగా బుధవారం ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఆదోని పట్టణంలోని రూట్స్ గ్లోబల్ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. స్థాపించిన మొదటి సంవత్సరం లోనే వందశాతం ఉత్తీర్ణత సాధించింది. ఉత్తమ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిందని కళాశాల డైరెక్టర్స్ జి.కేశవ నారాయణరెడ్డి, చిన్నప్పరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ జి.దినేష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేష్ తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీలో 450/455 మార్కులతో ఎం.సాయి నందిని ఫస్ట్ ర్యాంకు సాధించగా, 440 మార్కులకు పైగా 9 మంది, 430 మార్కులకు పైగా 18 మంది, 400 మార్కులకు పైగా 30 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఎంపీసీ గ్రూపులో 466/470 మార్కులు కమ్మ హర్షిత, 466 మార్కులతో కందికుంట్ల చిత్తారతేజ, గౌలి ఉదయ్‌రాజ్ మొదటి స్థానంలో నిలిచారన్నారు. అలాగే 460కు పైగా మార్కులకు 31 మంది, 450 మార్కులకు పైగా 75 మంది, 400 మార్కులకు పైగా 126 మంది సాధించారని చెప్పారు. తమ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

## ఇంటర్మీడియెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

**హొళగుంద, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 87 మందికి గానూ 74 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మందటి సంవత్సర విద్యార్థులు కూడా 197 మందికి గానూ 105 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 53.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. కళాశాల టాపర్‌గా చాపల ముస్కాన్ 970 మార్కులు, సెకండర్ టాపర్‌గా షేక్‌ఉనేజ 964 మార్కులు, మూడో టాపంరగా చాకలి శిరీష 962 మార్కులతో నిలిచారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు ఎన్.ఎస్.సందేశ్ 464 మార్కులు, ఏపీజే అబ్దుల్‌కలాం 452 మార్కులు, ఎస్.ప్రవళిక 449 మార్కులతో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో కళాశాల టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపల్ కె.ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పారుమంచాలలో రీ సర్వేపై అవగాహన సదస్సు




**జూపాడుబంగ్లా,, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు 5 వ దశలో భాగంగా బుధవారం మండలంలోని పారుమంచాల గ్రామంలో రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యలంలో గ్రామంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి, రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో వచ్చే అనుమానాలు, సందేహాలు, అపోహలు తొలగించడానికి గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు సర్వేకు తప్పనిసరిగా తమ వద్ద వున్న రిజిష్టర్ డాక్యుమెంట్స్, పట్టాదారు పాసుపుస్తకములు, డీ పట్టా, 1బి, అడంగల్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో హాజరై, వారు సాగు చేసే భూముల యొక్క ఖచ్చితమైన హద్దులు చూపించి సర్వే జరిపించుకుంటే సమస్యలు సమసిపోతాయన్నారు. రైతులు ఖచ్చితంగా రీ సర్వేకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగన్న,ఎంపిపి మిద్దె నీలమ్మ, మండల సర్వేయర్ అతీఫ్, టిడిపి నాయకులు మండడి వెంకట రమణారెడ్డి, విఆర్ఓ మౌలా భాష, రైతులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**హొళగుంద, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో క్షుద్ర పూజలు ఘటన స్థానికంగా తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. ఈనెల 3వ తేదీన స్థానిక సాయిబన్న దర్గా వెనుకభాగంలో 23 మంది వ్యక్తుల ఫోటోలను ఉంచి క్షుద్రపూజలు నిర్వహించిన ఆనవాళ్లు బయటపడడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటనపై బాధితులు వెంటనే స్పందించి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. తమపై కక్ష్య సాధింపునకు క్షుద్ర పూజలు నిర్వహించడం దారుణమన్నారు.ఈచర్యలు తమ కుటుంబ సభ్యులపై తీవ్ర మానసిక ప్రభావం చూపుతాయన్నారు. మరికొందరు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా భావిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృత్తంగాకుండా పోలీసుశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి కూడా అర్జీ రూపంలో వినతి పత్రం అందజేస్తామని వారు తెలిఆపరు.

## ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు

**గడివేముల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామానికి చెందిన కె.రాముడు కుమార్తె శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు చదివి, గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 600కు గానూ 573 మార్కులు సాధించి గడివేముల మండలంలో తృతీయ స్థానంలో నిలిచింది. బుధవారం ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కర్నూలు చైతన్య కాలేజీలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గానూ 467 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో ర్యాంకు సాధించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడో ర్యాంకు సాధించిన కె.త్రివేణిని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎం.రాఘవేంద్రరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## కబ్బడీపోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన శకునాల జట్టు



**పగిడ్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం సన్‌రైజ్ యువజన సంఘం సిఎస్ఐ సంఘ పెద్దల ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వజయంతి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబ్బడీ పోటీలు నిర్వహించారు. 28 కబ్బడీ జట్లు పాల్గొనగా హోరాహోరీగా కబ్బడీ జట్టు తలబద్దాయి. ప్రథమ స్థానంలో శకునాల కబ్బడీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో వడ్డెమాను కబ్బడీ జట్టు నిలిచింది. మూడవ స్థానాన్ని సుంకేసుల కబ్బడీ జట్టు కైవసం చేసుకుంది. నాల్గవస్థానంలో పంచలింగాల కబ్బడీ జట్టు నిలిచింది. మొదటిస్థానంలో నిలిచిన శకునాల కబ్బడీ జట్టుకు రూ.20000లు ( దాత : ఐఆర్ఎస్ వేల్పుల ఆనందకుమార్ ) రెండవ స్థానంలో నిలిచిన వడ్డెమాను కబ్బడీ జట్టుకు రూ. 15000లు (దాతలు : మాజీ సర్పంచ్ సిరిగిరి సుజాత, సురేష్‌రెడ్డి ) మూడవస్థానంలో నిలిచిన సుంకేసుల కబ్బడీ జట్టుకు రూ. 10000లు (దాత: స్థానిక ఉర్దూపాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ మొల్ల ఇమ్రాన్‌భాష ) నాల్గవ స్థానంలో నిలిచిన కబ్బడీ జట్టుకు రూ. 5000లు (దాత : రోళ్లపాడు చిలుకల వంశీ) నగదు బహుమతులను దాతల చేతుల మీదుగా విజేతలైన కబ్బడీ జట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజ్ యువజన సంఘసభ్యులు, సిఎస్ఐ సంఘ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు బెడ్‌షీట్లు పంపిణీ



**ఆదోనిటౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీ 2వ రోడ్డులోని వారాహి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బెడ్ షీట్లు పంపిణణ చేశారు. ఈ వృద్ధాశ్రమాన్ని కొత్తగా మొదలుపెట్టారని తెలిసి ఎప్పటిలాగానే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి కావాల్సిన వనరులను సమకూర్చడంలో సహాయం చేస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు మల్లికార్జునగౌడ్, శంకరమ్మ, జిల్లా చైర్మన్లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు, అధ్యక్షుడు ధర్మారెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విశిష్ట సభ్యులు నీల మోహన్, గోవిందరాజమూర్తి, ఓంప్రకాష్, డాక్టర్ ఉష, రాజేంద్ర, జితేంద్ర పాల్గొన్నారు.

## కస్తూరీబాలో ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత..

**కోసిగి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** కోసిగి మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియెట్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ షాబానా అజ్మీన్ తెలిపారు..బుధవారం వచ్చిన ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 35 మందికి గానూ 35 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 19 మందికి గానూ 19 మంది ఉత్తీర్ణత సాధించి నట్లు తెలిపారు..వీరిలో ద్వితీయ ఇంటర్‌కు చెందిన బి.హంస అనే విద్యార్థిని 1000 మార్కులకు గానూ 967మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఐశ్వర్య అనే మొదటి సంవత్సరం విద్యార్థిని 500లకు గానూ 485 మార్కులు సాధించి కళాశాల పేరును నిలుపారని కళాశాల ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపక బృందం అందరూ విద్యార్థినీయులకు అభినందనలు తెలిపారు.

## ప్రతిభ కనపరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**గోనెగండ్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** గోనెగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం ప్రతి ఏడాది తగ్గిపోతుంది. ఈఏడాది మొదటి సంవత్సరం ఇంటర్ మీగియట్ లో 140 మంది విద్యార్థులకు గాను కేవలం 40 మంది మాత్రమే (28 శాతం) పాస్ అయ్యారు.రెండవ సంవత్సరంలో 115 మందికి గాను 58 మంది మాత్రమే (65శాతం) పాస్ ఆయ్యారు. దీంతో జూనియర్ కళాశాల విద్యాబోధన పట్ల పిల్లల తల్లిదండ్రులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ పలితాలలో తమ ప్రతిభను కనపరిచారు. జూనియర్ ఇంటర్‌లో 112 మంది విద్యార్థులకు గాను 92 మంది విద్యార్థులు పాస్ ఆయ్యారు.సీనియర్ ఇంటర్‌లో 124 మందికి గాను 113 మంది విద్యార్థులు పాస్ ఆయ్యారు. సీనియర్ బైపీసీలో విద్యార్థి చాకలి చంద్రకళ 977 మార్కులు సాధించింది. సీనియర్ ఎంపీసీలో మంగళి శిల్ప 952 మార్కులు సాధించారు.అలాగే జూనియర్‌లో ఎంపీసీ కురువ వసంత్ 455, భారతి బైపీసీ 446, సుజాత 446, హరిప్రసాద్ 437 మార్కులు సాధించారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో జూనియర్ ఇంటర్‌లో 30 మందికి గాను 28 మంది పాస్ ఆయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 22 మందికి గాను 22 మంది పాస్ ఆయ్యారు. జూనియర్ ఇంటర్‌లో పద్మవతి 438 మార్కులు, సాధించారు. సీనియర్ ఇంటర్‌లో హేమలత 954 మార్కులు సాధించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు

## ఇంటర్మీడియెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**దేవనకొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదలయ్యాయి. ఇందులో భాగంగా దేవనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రతిభ చాటినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌శర్మ తెలిపారు. ఇంటర్మీడియెట్ సెకండియర్ ఎంపీసీలో పింజారి మహమ్మద్ 931 మార్కులు, బుసలు అశోక్ 908 మార్కులు, బైపీసీలో దేవరింటి వీరన్న 907 మార్కులు సాధించారన్నారు.ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర ఫలితాల్ల బైపీసీలో తెలుగు వాణణ 376 మార్కులు, బైపీసీలో 346 మార్కులతో మాదిగ మాధురి, ఎంపీసీలో 344 మార్కులతో గొల్ల శివకుమార్ ప్రతిభ చాటారన్నారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో నారాయణ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**ఆదోనిలీగల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఆదోని పట్టణంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుంచి విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆదోని పట్టణంలోని నారాయణ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో అక్షయ 466/470, చైతన్య 463 మార్కులు, కె.యువరాజు 463 మార్కులు, అభిరామ్ 463, మహమ్మద్ అరీజ్ 463, అలాగే 460 మార్కులకు పైగా 12 మంది, 450కు పైగా 23 మంది విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో జ్యోహ్రలైబ 451/455, మోహనశ్రీ 451 మార్కులు, ఎన్.వైష్ణవి 450 మార్కులు, సి.హారిక 450 మార్కులు, ఎం.హేమంత్‌కుమార్ 450 మార్కులు, 450కు పైగా మార్కులు 5 మంది, 440 మార్కుకు పైగా 13 మంది సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో సాయిశ్రీ గౌరి 990/1000, కె.హర్షియా భాను 987 మార్కులు, 980మార్కులకు పైగా 8మంది సాధించారన్నారు. ఎంపీసీ విభాగంలో ప్రవళిక 986/1000, చంద్రకళ 984 మార్కులు, రూపాపాఇల్ 984 మార్కులు, 980కి పైగా మార్కులు 9 మంది సాధించారన్నారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ అభినందించారు.

## గుంతకందాలలో సంచార చికిత్స



**వెలుగోడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో సంచార చికిత్స కార్యక్రమం నిర్వహించారు. స్థానికులకు బీ.పి. షుగర్ వ్యాధులు, గర్భవతులకు పరీక్షలు, వ్యాధి టీకాలు వేశారు.వేసవి కాలం కావున వడదెబ ఓబ, హెచ్‌పివి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన మంచినీరు, మజ్జిగ వంటి పానీయాలు అధికంగా తీసుకోవాలని 11గంటలలోగా పనులు ముగించు కొని ఇళ్ళకుచేరుకోవాలని సూచించారు.డాక్టర్.పి.జహీర్‌వలి, ఎంపిహెచ్ఈఓ శ్రీనువాసులు, సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్‌పిలు జితేంద్రకుమార్,వరలక్ష్మి దేవి,ఆశ వర్కర్లు పార్వతి, లక్ష్మిదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా పోష్టులకు దరఖాస్తులు చేసుకోండి



**నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు నందికొట్కూరు పరిధిలోని ఖాళీగా ఉన్న 14 అంగన్వాడీ ఆయా పోష్టులకు అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవచ్చునని సి.డి.పి.ఓ, మంగావల్లి తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతు నందికొట్కూరులో 6వ అంగన్వాడీ కేంద్రంలో 1(బిసి.సి), నందికొట్కూరులో 20వ అంగన్వాడీ కేంద్రంలో 1(ఓసి), మిడుతూరు మండలములో పైపాలెం అంగన్వాడీ కేంద్రంలో 1(ఓసి), చౌట్కూరు 3వ అంగన్వాడీ కేంద్రంలో 1(బీసి.డి), పగిడ్యాల మండలంలో లక్ష్మాపురం అంగన్వాడీ కేంద్రంలో 1(ఓసీ) ఆంజనేయనగర్ అంగన్వాడీ కేంద్రంలో 1(ఓసి, ఈడబ్ల్యూఎస్), పాములపాడు మండలం మిట్టకందాల 3వ అంగన్వాడీ కేంద్రంలో 1(బి.సి.సి.), కొత్తపల్లి మండలంలో పి.సిద్దేశ్వరం కేంద్రంలో 1,(ఓసి), ముసలిమడుగు 1వ కేంద్రంలో (ఓసి), జి.వీరాపురం 2వ కేంద్రంలో 1, (ఓసి(విహెచ్), సింగరాజు పల్లి అంగన్వాడీ కేంద్రంలో 1(ఎస్సీ 3), పెద్ద గుమ్మడాపురం గూడెం అంగన్వాడీ కేంద్రంలో 1(ఎస్టీ), జానాలగూడెం అంగన్వాడీ కేంద్రంలో 1(ఎస్సీ), ముసలిమడుగు గూడెం అంగన్వాడీ కేంద్రంలో 1,(ఎస్టీ) ఖాళీగా ఉన్నట్లు సిడిపిఓ తెలిపారు. 10వ తరగతి తప్పని సరిగా ఉత్తీర్ణులై ఉండాలి, 1.7.2025నాటికి 21 ఏళ్ళు నిండి 35 ఏళ్ళలోపు వారై ఉండాలని, అభ్యర్థినీలు తప్పని సరిగా వివాహితురాలై, స్థానికరాలై ఉండాలని ఎస్సీ, ఎస్టీ జనవాస ప్రాంతాలలో అభ్యర్థినీలలో 21 ఏళ్ళు నిండిన వారు లేనిచో దిగువ వయసు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పుట్టిన తేదీ, కుల ధృవీకరణ, పత్రం, నివాస స్థలం, వితంతవులు భర్త మరణ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, వికలాంగులు సదరన్ సర్టిఫికెట్, తగిన సర్టిఫికెట్లతో ఈ నెల 15.04.2026 ఉదయం 10.30 గంటల నుండి 23.04.2026 సాయంత్రం 5 గంటల లోపు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం పని దినాలలో అందజేయాలని సిడిపిఓ తెలిపారు, మిట్టకందాల 3వ అంగన్వాడీ కేంద్రం(బీసి.సి) ఈ పోష్టుకు సంభంధించి ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయస్థానంలో ధబ్ల్యూ.పి.నెంబర్ 34892/2025 ద్వారా పెండింగ్‌లో ఉన్నది కావున ఆ పోష్టు కోర్టు వెలువరించే తుది తీర్పుకు లోబడి నియామకం చేపట్టబడుతుందని సి.డి.పి.ఓ.తెలిపారు.

## నేడు చెరువు తండాకు ఎమ్మెల్యే రాక

**తుగ్గలి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** మండల పరిదిలోని సి.జి.తాండ పంచాయితీలోని కింది చెరువు తాండ గ్రామానికి గురువారం పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ వస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో రూ.26.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీ పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వెలుగు కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్ వితరణ



**వెలుగోడు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** పట్టణంలోని వెలుగు కార్యాలయానికి(డిఆర్డీఏ) వెలుగోడు కెనరా బ్యాంక్ మేనేజర్ హారివరం ప్రదీప్ దాదాపు రూ.9 వేలు విలువ చేసే వాటర్ డిస్పెన్సర్‌ను బుధవారం తమ సిబ్బందితో కలిసి ఏపిఎం జయేశ్వరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతు వాటర్ డిస్పెన్సర్ కార్యాలయం సిబ్బందికి, పొదుపు మహిళలకు ఉపయోగకరంగా ఉంటుందని ఇవ్వడం జరిగిందన్నారు. కార్యాలయ సిబ్బంది బ్యాంక్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లహరి,సుధాకర్, హుస్సేన్, కాశయ్య, ఆచారి పాల్గొన్నారు.

## శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనంది జూనియర్‌కళాశాల విద్యార్థినీ విద్యార్థులు బుధవారం వెలు వడిన 2025-2026 ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. జూనియర్ విభాగం నందు సిఈసి (ఇంగ్లీష్ మీడియం)లో యస్.మహబూబ్‌బాష 491/500 స్టేట్ 3వ ర్యాంక్, బైపిసి(ఈఎం)లో కె.మనశ్విని 451/455 స్టేట్ 3వ ర్యాంక్, యస్.రెహానా 451/455 స్టేట్ 3వర్యాంక్,యం.పి.సి(ఈఎం)లో డి.సాయిభరత్ 465/470 స్టేట్ 5వ ర్యాంక్, యస్.బీబి అఫ్సానా 465/470 స్టేట్ 5వ ర్యాంక్, సీనియర్ విభాగం నందు యం.పి.సి.(ఈఎం) ఆర్.అమృత 991/1000 స్టేట్ 5వ ర్యాంక్, డిస్టిక్ 1వ ర్యాంక్, బైపిసి(ఈఎం)లో డి.పర్వీన్ 991/1000 స్టేట్ 5వ ర్యాంక్, డిస్టిక్ 1వ ర్యాంక్, యస్.ఇంతియాజ్ 988/1000 స్టేట్ 5వ ర్యాంక్, డిస్టక్ 1వ ర్యాంక్, కె.సౌజన్య 986/1000 స్టేట్ 5వ ర్యాంక్ డిస్టిక్ 1వ ర్యాంక్, సిఈసి(తెలుగు మీడియం)లో యం.నిరీక్షన్ 900/1000 టౌన్ టాపర్‌గా నిలిచివారు. నందికొట్కూరు పట్టణానికి ఇంటర్‌లో మంచిమార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనిలిచారని ఛైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కరస్పాండెంట్ డా.జె.శ్రీనువాసరెడ్డి, ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

## పేదవాడి కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్లు



**ఆలూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. అనంతరం ఆమె రూ.5 లకు టోకెన్లు అందజేసి పేద వారితో కలిసి భోజనం చేశారు. ఏ ఒక్క పేదవాడు పస్తులు ఉండకూడదన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయమని అందులో భాగంగానే ఇప్పటికి 269 క్యాంటీన్లు ప్రారంభిం చడం జరిగిందన్నారు. త్వరలో మరో 72 ప్రారంభం కానున్నాయన్నారు. వైకుంటం శవప్రసాద్, ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎస్పై మన్మధ విజయ్, చిప్పగిరి నరసింహులు, టిడిపి నాయకులు నర్సప్ప, అంబన్న, మసాలా జగన్, రెహామాన్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తుగ్గలి కేజీబీవీ విద్యార్థినీల ప్రభంజనం

**తుగ్గలి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినీలు బుధవారం 2025-2026 ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనపరిచి ప్రైవేట్ కలాశాలలకు ధీటుగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ఎస్.ఓ. షాహీన్ తెలిపారు. ప్రథమ సంవత్సరం (బైపిసి)లో బి.మైత్రి 424/440, ద్వితీయ స్థానం ఎస్.షహీన్ 415/440, ద్వితీయ సంవత్సరం (బైపిసి)లో ఏ.సంకీర్తన 975/1000, ద్వితీయ స్థానం ఎం.శ్రీజ 968/1000, తృతీయ స్థానం ఏ.దివ్య 964/1000 ఉత్తీర్ణత సాధించారని, తమ కళాశాల విద్యార్థినీలు ప్రథమ సంవత్సరంలో 85శాతం, ద్వితీయ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సాధించారని ఎస్.ఓ.తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థినీలను అధ్యాపక బృందం అభినంధనలు తెలిపారు.

## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి

**దేవనకొండ, ఏప్రిల్ 15, ప్రభావతార్త;** దేవనకొండ మండలంలోని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయిం చాలని వైద్యాధికారి విజయ్‌భాస్కర్ తెలిపారు. బుధవారం వైద్యాధికారి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా లభిస్తుందన్నారు.హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం వల్ల భవిష్యత్ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు.ఇప్పటికే గ్రామాల్లోని ప్రజలకు దీనిపై అవగాహనకల్పిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటి వరకు వేయించుకోని ప్రతిఒక్కబాలిక వ్యాక్సిన్‌ను వేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆనంద్ సేవలు చాలా విలువైనవి



**మంత్రాలయం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న సెయింట్ థామస్ మార్తోమా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ సేవలు చాలా విలువైనవని పాస్టర్ సెబి అచ్చన్ అన్నారు. బుధవారం బదిలీపై వెళ్తున్న ఆనంద్‌కు కరస్పాండెంట్ జాన్‌జాకబ్ ఆదేశాల మేరకు సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆనంద్ ఏసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం ఆనంద్‌కు శాలువా, పూలమాలలు వేసి సన్మా నించారు.ఆనంద్ ఎక్కడ విధులు నిర్వహించినా క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు అనిత, పద్మ, స్వరూప, చిట్టి, నర సయ్య, బాబు, స్వాతి, అంజలి, మీనాక్షి పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, FAIZ MD KHAN SHAKEEL S/o MOHAMMED RIYASAT KHAN Employed as SA (Phy.Sci) in the Department of School Education-A.P, R/o 25/559, Havana Pet, VTC: Adoni, PO: Adoni, Sub District: Adoni, District: Kurnool, Andhra Pradesh-518301, have changed my name to F M K SHAKEEL.

(Ro.No. 1940)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పేద ప్రజల ఆకలి తీర్చడమే 'అన్న క్యాంటీన్' ధ్యేయం : రాఘవేంద్రరెడ్డి

**- కోసిగిలో అన్నాక్యాంటీన్ ప్రారంభించిన నాయకులు గుడిసె కృష్ణమ్మ, రాఘవేంద్రరెడ్డి..**



**కోసిగి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడం బిగించాడని దీంతో కేవలం రూ.5లకుఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ నల్లగౌనురాఘవేంద్రరెడ్డి అన్నారు..ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను బుధవారం రాఘవేంద్రరెడ్డి కోసిగిలో ఘనంగా ప్రారంభించారు..ఈ మహత్తర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మతో పాటు నియోజకవర్గ బిజేపి ఇంచార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్నలు హాజరయ్యారు.. అనంతరంఅందరు కలసి క్యాంటీన్‌ను లాంఛనంగా ప్రారంభించారు..అలాగే ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్, ఎస్ఐ. రమేష్‌రెడ్డిలు కూడా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్‌టిఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి పేదవాని కడుపు నింపితే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన బాటలో మరో అడుగు ముందుకు వేసి ఐదు రూపాయలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని పేదవారికి అందించేందుకు అన్న క్యాంటీన్ వ్యవస్థకు నడంబిగించాడన్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అందించే భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉండాలని స్పష్టం చేసారు..పేద ప్రజలకు ఆకలి తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అన్నాక్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందనా న్నరు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు అయ్యన్న, నల్లగౌను రామకృష్ణరెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాలపల్లి వెంకటేష్, మాజీ జెడ్‌పిటిసి మాలపల్లి లక్ష్మయ్య, టిబిపి ఛైర్మన్ టిప్పు సుల్తాన్, జక్కనగేని వెంకటేశ్వర్లు, జ్ఞానేష్, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# తగ్గుముఖం పట్టిన గంగ.. రైతన్నల్లో బెంగ



**రుద్రవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తెలుగుగంగలో సాగునీరు తగ్గుముఖం పట్టడంతో రుద్రవరం మండలంలోని రైతన్నలు ఆందోళన చెందుతూ బెంగపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు శ్రమించి అరుగాలం సాగుచేసిన పంటలు ఇంకా చేతికి అందకముందే తెలుగుగంగలో సాగునీరు తగ్గుముఖం పట్టడంతో రుద్రవరం మండలంలోని అయా గ్రామాల్లోని రైతన్నలు ఏమిచేయాలో తెలియక అయోమయస్థితిలో పడ్డారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్కడక్కడ వరికోతలు జోరుగా మొదలయ్యాయి. కానీ ఇంకా కొందరి రైతుల పంటపొలాలు పసిమీదనే ఉన్నాయి. ఇలా వుంటే గంగ అధికారులు సాగునీరును హఠాత్తుగా తగ్గించడంతో చివరి ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంది. గంగ ఉన్నతాధికారులు తెలుగుగంగలో ఇంకా పది దినాలు సాగునీటి సామార్థ్యం పెంచి చేతికందవచ్చిన పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించి రైతన్నలను ఆదుకోవాలని పలుగ్రామాల రైతులు కోరుతున్నారు.

## పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పటికైనా పదవులు

**: ఎమ్మెల్యే విరుపాక్షి**



**చిప్పగిరి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** పార్టీని నమ్ముకుని కష్టించి పనిచేసిన ఎప్పటికైనా పదవులు దక్కుతాయని,దీనిని అధిష్టానం గుర్తించి తప్పక పదవులు కేటాయిస్తారని ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి సూచించారు. బుధవారం మండల కేంద్రం చిప్పగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందు మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్సీపి పార్టీ అధినేత వైస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆస్పరి మండలానికి చెందిన జడ్పీటీసీ దొరబాబుకి రాష్ట్ర ఎస్సీ సెల్ జెయింట్ సెక్రటరీగా మరియు దత్తరెడ్డి కి రాష్ట్ర బూత్ కమిటీ జెయింట్ సెక్రటరీగా మరియు ఎంపీపీ భర్త రామాంజినేయులు కి రాష్ట్ర బిసి సెల్ జెయింట్ సెక్రటరీగా మరియు జిల్లా రజక విభాగం అధ్యక్షుడుగా చాకలి బలరాముడు,ఆలూరు నియోజకవర్గం రజక విభాగం అధ్యక్షుడుగా చాకలి కొలుట్ల నియమితులయ్యారు.దీంతో తమకు పదవులు కేటాయించిన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షిని ఘనంగా పూలమాలలతోనూ శాలవాలతోను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రుమటాలజీ అవగాహన

**: నెలలో ప్రత్యేక కార్యక్రమం**




**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త** కర్నూలు మెడికల్ మెడికవర్ హాస్పిటల్ లో రుమటాలజీ అవగాహన నెల సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో కీళ్ల వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్థ్రైటిస్, జాయింట్ పెయిన్, ఆటోఇమ్యూన్ వ్యాధులపై ప్రజలకు వివరించారు. డాక్టర్ సృజన ఏ కీళ్ల నొప్పులు, వాపు, ఉదయం గట్టితనం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా తొందరగా చికిత్స తీసుకోవాలని సూచించారు. ముందుగానే గుర్తిస్తే వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. హాస్పిటల్ హెడ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సరైన సమయంలో చికిత్సతో దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన నరవ దంపతులు..!

**: దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి**

**పెద్దకడబూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేతలు నరవ రమాకాంత్ రెడ్డి, ఆయన సతీమణి నరవ శశిరేఖలు బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి ని విజయవాడలో కలిశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయం నియోజక వర్గం లో ఆయా మండలాల్లో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని అలాగే కొన్ని గ్రామాల్లో అన్యాక్రాంతమవుతున్న దేవాలయ భూమిని కాపాడేలా సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు దీర్ఘకాలికంగా ఉన్న దేవాలయ భూముల సమస్యలపై రాష్ట్ర మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు మంత్రి ఆనం నారాయణరెడ్డి తమ విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించారన్నారు

## శ్రీ కాళీ ప్రసాద ఆశ్రితాశ్రమం సంధర్శించిన రాష్ట్ర హైకోర్టు జడ్జి



**నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలో ఉన్న శ్రీ కాళీ ప్రసాద ఆశ్రితాశ్రమం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎన్. హరినాథ్‌రెడ్డి సంధర్శించారు. బుధవారం పల్లె ప్రియాంక సేవా సమితి అధ్యక్షులు పల్లె మోహన్‌రావు (రిటైర్డ్ జిల్లా జడ్జి)ఆహ్వానం మేరకు జడ్జి ఆశ్రమాన్ని సంధర్శించారు. ఆశ్రమంలోని వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ కొంత సమయం గడిపారు. 100 ఏళ్ళ వయస్సు గల వృద్ధురాలిని పలుకరించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మంచి వాతావరణంలో ఆశ్రమం ఉందని జడ్జి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కారయక్రమంలో నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి శోభరాణి, నరసింహారెడ్డి, ధర్మారెడ్డి, శివరాముడు, సామాజిక సేవా కార్యకర్త రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శోభారాణి, పూర్వపు విద్యార్థి సంఘం మండ్లెం రామిరెడ్డి, అలువాల సురేష్, సేవా సమితి, సన్‌మార్గ్ సేవా సంస్థ, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, ఏప్రిల్ 15, ప్రభావతార్త;** ముస్లింల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా మంత్రాలయం ముస్లీం సోదరులు ఎదురు చూస్తున్న షాదీఖానాను రాఘవేంద్రరెడ్డి మంజూరు చేయించంతో బుధవారం మంత్రాలయం ముస్లీం సోదరులు రాఘవేంద్రరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎలాంటి అభివృద్ధి కావాలంటే అలా అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ముస్లీం సోదరులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న షాదిఖానా మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. సాదికానా మంజూరు చేయించడంలో ఎనలేని కృషి చేసిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మాధవరం మాజీ సర్పంచ్ రఘు నాథ్‌రెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి లను పూలమాలలు వేసి శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వరదరాజు, ముస్లీం మతపెద్దలు గాజుల బాషా, ఖాజాహుసేన్ తాత, బేల్దారు మాబాషా,ఇమాం ఖాజాబందేనవాజ్, పింగాణిణ ఖాజా, అండేబాషా, షఘబువలి, రఫీ, హైమత్‌ఖాన్, ఇమాంసాబ్, రఫీ, చాంద్‌బాషా, హజరత్, జక్రియ, మహమ్మద్‌రఫీ, అండేఖాజ, రసూల్, అల్లి, మహబూబ్, టీడీపీ నాయకులు టైగర్ రఘు, శివ తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రత పెంపుకు ఎపియస్‌ఎసి ప్రత్యేక చర్యలు

**: జిల్లా మండల స్థాయి జల వనరుల మ్యాపుల సమర్పణ**

**నంద్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలో అమలవుతున్న జలదార జలమారతి 100 రోజుల కార్యక్రమంలో బాగంగా వ్యవసాయం తాగునీటి సరఫరా మరియు భూగర్భ జలాల పునరుద్దరణ లక్ష్యంగా బౌగోళిక సాంకేతిక తలను సమర్ధవంతమగూ వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి తెలిపారు. బుదవారము కలెక్టరు చాంబర్‌లో అంధ్రప్రదేశ్‌స్పేస్ అప్లికేషన్ సెంటరు (ఎపియస్‌ఎసి) ఐటి అండ్ ఈసి విభాగం అద్వర్యంలో జిల్లాకు నియమితులైన శాస్త్రవేత్త కే లక్ష్మీకాతరెడ్డి జిల్లా మండల స్థాయి జలవనరుల మ్యాప్‌ల వివరాలను కలెక్టరు వివరించారు.ఈసందర్భముగా శాస్త్రవేత్త కలెక్టరుతో సమావేషమై జిల్లా మరియు మండల స్థాయిలో రూపొందించిన బౌగోళిక పటాలను సమర్పించారు. ఈ మ్యాపులలో వాగులు కాలువలు చెరువులు నదులు రిజర్వాయర్లు వంటి ఉపరితల జలవనరుల వివరాలతో పాటు జిల్లా మండలాలు గ్రామాలు నివాస ప్రాంతాల పరిపాలన సరిహద్దులు పొందుపరచారు. అదనముగా రేల్వే మార్గాలు రహదారి జాలం వంటి మౌళిక వసతుల వివరాలు కూడా చేర్చబడ్డాయి. ఈ పటాలు సాగునీటి శాఖకు గ్రామస్థాయిలో ప్రణాళికలు రూపొందించడములో



సమర్ధవంతమైన నిర్ణయాలు తీసుకోవడములో కీలంంగా ఉపయోగపడతాయని కలెక్టరు వివరించారు.జిల్లాఓ నీటి భద్రతను మెరుగుపర్చడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయము తో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతము చేయాలని కలెక్టరు అదికారులనుకోరారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా.. తరగతి గదుల భూమి పూజ

**ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరులోని మచాని సోమప్ప జెడ్‌పీ గర్ల్స్ హై స్కూల్‌లో కొత్త తరగతి గదుల నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వి.జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంజీ చారిటీస్ ఛైర్మన్ శ్రీ మచాని రామన్న రమేష్ మరియు వారి సతీమణి శ్రీమతి యశోద పాల్గొన్నారు. పిఫోర్ మార్గదర్శకాలు మరియు సిఎస్సార్ నిధుల కింద ఈ తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా విద్యా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే మచాని రామన్న రమేష్ గారి సేవలను ప్రశంసిస్తూ, ఎమ్మిగనూరు అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించడం, సామాజిక సేవలు నిర్వహించడం,పేద విద్యార్థులకు విద్యా సహాయం అందించడం వంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని అన్నారు. పద్మశ్రీ మచాని సోమప్ప గారి సేవలను స్మరించుకుంటూ, ఆ సేవా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ కామర్తి మిన్నప్ప పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 100 కుటుంబాలు చేరిక




**: జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మీసాల సుమలత**

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** స్వచ్ఛంద సేవకురాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నగర అధ్యక్షురాలు మీసాల సుమలత, వంద కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి మూలింటి మారెప్ప మరియు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు ఆమెకు పార్టీ కండువా వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఆమె వెంట వంద కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ బేగ్ సూచన మేరకు సుమలత కు కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు మాట్లాడుతూ మీసాల సుమలత చేరికతో కాంగ్రెస్ పార్టీ బలం చేకూరిందని, సుమలత ఎన్నో స్వచ్ఛంద సంస్థ ద్వారా కార్యక్రమాలను నిర్వహించారని, పార్టీ అభివృద్ధి చెందుతుందని క్రాంతి నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సుమలత మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను వైఎస్ షర్మిలా రెడ్డి మరియు అమర్జహా బేగ్, బి క్రాంతి నాయుడు కాంగ్రెస్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోనికి తీసుకుని వెళ్లి కార్యక్రమాలు చేపట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తామని సుమలత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, కాంగ్రెస్ నాయకులు సాల్ రాజు, కల్లూరు ప్రభాకర్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ కాదు సక్రమమే..!

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** నందవరం మండలంలోని సర్వే నంబర్ 3823 లో నందవరం గ్రామానికి చెందిన మల్లికార్జున గౌడ్ తండ్రి శివన్న గౌడ్ కు 0.30 సెంట్లు స్థలాన్ని ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో మేము ఊరిలో లేని విషయాన్ని తెలుసుకుని కురువ కులస్థులైన 12 మందికి ఏలాంటి ఆధారాలు లేకుండా మరియు జత పరచకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని గత కొద్ది రోజుల క్రితం తెలిపారు. కానీ వాస్తవంగా అక్రమం కాదు సక్రమమే అని ఆ స్థలానికి సంబంధించిన నందవరం గ్రామానికి చెందిన పెద్ద భీరప్ప బుధవారం అన్ని ఆధారాలతో పత్రిక విలేకరులకు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందవరం మండలంలోని సర్వే నెంబర్ 382 లో 32 సెంట్లు స్థలాన్ని 1932 మొదలుకొని 1997 మధ్యలో పలు దఫాలుగా భూ యజమాని శివన్న గౌడ్ తండ్రి ముద్దన్న గౌడ్ నుంచి కొనుగోలు చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ సమయంలో అన్ని ఆధారాలతో కూడిన దస్తావేజులతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. మాకు భూమి విక్రయించిన వ్యక్తి వారసులు ప్రస్తుతం అక్రమ రిజిస్ట్రేషన్ చేశారంటూ అధికారులపై ఒత్తిడి పెడుతున్నారు. కానీ వాస్తవంగా అన్ని ఆధారాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. కావున ఈ విషయం పై అధికారులు స్పందించి మా దస్తావేజులు పూర్తి స్థాయిలో పరిశీలించి మాకు న్యాయం చేయాలని తమరిని కోరుతున్నాను. ఈ విషయం పై సబ్ రిజిస్ట్రార్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా ఇరువురిని పిలిచి రిజిస్ట్రేషన్ ధరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అయితే వెంటనే ధరఖాస్తులు రద్దు పరిచి ఏవరిది సక్రమంగా ఉంటే వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## టూ టౌన్ సి.ఐ. గా ఎం. శ్రీధర్ బాధ్యతల స్వీకరణ

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



కర్నూలు నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం. శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కర్నూలు ఫ్యాక్షన్ జోన్‌లో విధులు నిర్వహించిన ఆయనను టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సి.ఐ. గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎం. శ్రీధర్ 2009 బ్యాచ్‌కు చెందిన ఎస్సైగా పోలీస్ శాఖలో చేరి, తన సేవా కాలంలో అంకితభావంతో పనిచేసిన అధికారిగా మంచి పేరు సంపాదించారు. గతంలో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటి వరకు సిఐగా ఉన్న జీవి నాగరాజురావు ను ఆళ్లగడ్డ టౌన్‌కు బదిలీ చేశారు. ఆయన సేవలను అధికారులు అభినందించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీధర్ మాట్లాడుతూ, టూ టౌన్ పరిధిలో చట్టం, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుంటూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆకపోగు ప్రభాకర్

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ మరియు రాష్ట్ర కమిటీలను ప్రకటించిన సందర్భంగా, కోడుమూరు నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ ఆకపోగు ప్రభాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆకపోగు ప్రభాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, నాయకత్వం సూచించిన మార్గంలో ముందుకు సాగుతానని తెలిపారు. అలాగే ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్ , జిల్లా పార్టీ అధ్యక్షురాలు గుడిసే ఆదికృష్ణమ్మ , శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## వైసిపి రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసరెడ్డి

**కోవెలకుంట్ల, ఏప్రిల్, 15,ప్రభాతవార్త :**



వైసిపి పార్కొట రానున్న 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ పదవులు కష్టపడే వారికి కట్టబెట్టుతుంది. ఇందులో బాగంగా రైతులంటే ఎంతో ప్రేమా గౌరవము ఉన్న పొట్టిపాడు శ్రీనివాసరెడ్డి రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరీ ఎన్నికల చేసింది. మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి సిఫార్సుతో యువనాయకుడు అయిన పొట్టిపాడు శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర పార్టీలో భర్తు దొరకము చాలా అదృష్టము.ఈసందర్భమగూ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకముతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రూతు విభాగ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు కృజ్ఞతలు చెప్పారు. అలాగే మా స్థానిక నాయకుడు మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డి రుణ పడి ఉంటానని చెపొక్కరు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య..!

**ప్యాపిలి ఏప్రిల్15ప్రభాతవార్త :**



ప్యాపిలి పట్టణంలోని శ్రీరామ టాకీస్ సమీపంలో ప్రాంతానికి చెందిన రామాంజనేయులు(30) అలియాస్ బిట్టు అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. బస్టాండ్ సమీపంలో సెల్ ఫోన్ల షాప్ ను నిర్వహించే వారని, ఐదు రోజుల నుంచి అతని కనిపించడం లేదని పేర్కొన్నారు. భార్య మహేశ్వరి కాన్పు కోసం పుట్టినిల్లు అయిన గుడిపాడు గ్రామానికి వెళ్లిందని వివరించారు. గత మూడు రోజుల నుండి భార్య మహేశ్వరి ఫోన్ చేస్తున్నప్పటికీ స్పందించకపోవడంతో ఆమె పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అతని ఇంటికి చేరుకొని తలుపులు తలుపులు తీశారని, ఉరి వేసుకుని మృతి చెందిన రామాంజనేయులు మృతదేహంగా కనిపించడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

## రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులుగా.. మాజీ ఎంపి డాక్టర్ సంజీవ కుమార్

**- హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి సంఘం**

**కోడుమూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా కర్నూలు మాజీ ఎంపి డాక్టర సంజీవ కుమార్ ఎంపిక పట్ల పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. కర్నూలు జిల్లాలో టీడీపీ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా నేడు డాక్టర్ సంజీవ కుమార్‌ను ఎంపిక చేయడం జరిగిందని కోడుమూరు మండల టీడీపీ నాయకులు పద్మశాలి సంఘం నాయకులు రమేష్ తెలిపారు. ఈ ప్రాంతంలో అత్యధిక శాతం ఉన్న బిసీలను అంతా ఒకే తాటిపై తెచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించేందుకు నేడు రాష్ట్ర టీడీపీ కీలక నేతలు డాక్టర్ సంజీవ కుమార్‌ను ఎంపిక చేశారన్నారు. ఈ భాధ్యతను తమ నేత ఎంతో శాయక్తులతో కృషి చేసి టీడీపీని ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ ఎంపికను నేడు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృవీకరించారన్నారు. అంతే గాక ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ కుమార్ ముఖ్యమంత్రిని కలిసిరావడం జరిగిందన్నారు. తమ నేతపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయమని ఊరురూ టీడీపీ నాయకులను,కార్యకర్తలను కలిసి పార్టీ బలాన్ని పెంచడమే తమ లక్ష్యంగా ఎంచుకుంటామన్నారు. అంతే గాక గత రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతి,సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకుపోతామన్నారు.